మాట. "అవునండీ! సంప్రదాయమే అనడానికి నేను సిగ్గుపడను. నలుగురూ కలిసినప్పుడు ఒకరి నొకరు దూషించుకోవడం బయట వారిని విమర్శించడమూ కంటె ఒకరి నొకరు పొగుడు కుంటూ కాలక్షేపం చేయడం అవి నీతి అంటారా" అన్నాడట మునిమాణిక్యం.

మునిమాణిక్యాన్ని గురించి చెప్పాలంటే బ్రహ్మ వస్తు నిర్ణయార్థం తార్కికులు ఉపయోగించే "నేతి నేతి" అనే పదాలు చాలవరకు ఉపయోగించ వలసి వస్తుంది. మునిమాణిక్యాన్ని గూర్చి ఏ ప్రశ్న వేసినా వేయండి "కాదు" అనే నా సమాధానం. ఆయన స్ఫురద్రూపియా? కాదు. సౌందర్యయా? కాదు. శాస్త్రివాడా? కాదు. పండితుడా? కాదు. పామరుడా? కాదు. విలాసార్థియా? కాదు. సన్యాసియా? కాదు. మంచివాడా? కాదు. దుర్మార్గుడా? కాదు. ధనికుడా? కాదు. నిరుపేదయా? కాదు. శాంతమూర్తియా? కాదు. కాదు. ముక్కోపియా? కాదు. మానవ సహజమైన గుణాలన్నిటినీ కలిపి సగమిస్తే ఆయన అవుతాడని నా యుద్దేశ్యము.

మునిమాణిక్యానికి లౌకిక జ్ఞానము బొత్తిగా తక్కువ. ఇల్లేలోకమనుకొని, ఇంటి ఆనందాన్నే తన అనుభవానికి సరిహద్దు చేసుకొన్న వ్యక్తికి అనుభవ జ్ఞానములో ఏముంటుందంటారా? లేదా? ఆయన ఒక్కొక్కప్పుడు డమాయి కత్తాన్ని నటిస్తాడు. ఒక్కొక్కరి వేషాలు వేస్తాడు. తెలిసీ తెలియని వాడుగా కనిపిస్తాడు. పిచ్చి ప్రశ్నలు వేలకు వేలు వేస్తాడు. అవసరమైనప్పుడు ఉపాయకరమైన అబద్ధాలుకూడా అల్పాల్పంగా ఆడతాడు. ఇదంతా లోకాన్ని మభ్యపెట్టి తానుకూడా తెలివి

తేటలు గలవాడని తెలియ చేసుకోడానికి ఎత్తుగడ, ఈ వక్రబుద్ధులకు ప్రపంచం మోసపోదని తెలిసి కోగల జ్ఞానంకూడా ఈయనలో ప్రాధాన్యం. లౌకిక తెలుగని వాక్కు; నాలుగు తెలియని నడవడి-మునిమాణిక్యం శీలంలోని విశేషాలు,

మునిమాణిక్యానికి జీవితంలో సమస్యలనేవి లేవు. జీవిత పర్యాయావధి జీవించడమే అని కాబోలు ఆయన తలపు. పెద్ద పెద్ద సమస్యలపై ఆయన కక్షిపాత్రియుడుకే నేడు. రాజకీయ సిద్ధాంతాలన్నా మత విషయాలన్నా నైతిక సూత్రాలన్నా ఏవిధ రకు కళాసిద్ధాంతాలన్నా ఆయనకు తలనొప్పి. జీవితం సిద్ధాంతాల నన్నిటినీ అతిక్రమించి సాగి పోతుందని ఆయన నైతిక సిద్ధాంతం. ఆయన జీవితంలోని ప్రతిఘట్టం ఈ సిద్ధాంతం మీద ఆధారపడ్డదే! నీతికి నడవడికి హృదయ మొక్కటే మార్గదర్శి అని ఆయన నమ్మకం, కళాసంస్కృతిచే హృదయాన్ని సదిల పరుచుకొని దానిని నమ్మి ఏకార్యమైనా చేయవచ్చునంటాడు మునిమాణిక్యం. నేనొకప్పుడాయనను మందలిస్తూ 'లోకం మెచ్చినా బుద్ధి లేదండీ' అన్నాను. 'వాస్తవమే కాని హృదయ ముందండీ' అన్నాడు చటుక్కున. ఈ వింత వ్యక్తి భావాలతో బుద్ధిమంతులెవరేకీ భవిస్తారు?

మునిమాణిక్యంలో సమంజసమైన పద్ధతి చాలా కనిపిస్తుంది. ఆయన ఖద్దరు కడతాడు, కాని జాతీయ తత్త్వాలతో ప్రసక్తి పెట్టుకోడు. తెలుగు దేశాన్ని తెలుగు మయం చేసేయాలంటాడు, కాని ఎప్పుడూ ఇంగ్లీషు పుస్తకాలు ఇంగ్లీషు పత్రికలూ చదువుతూనే ఉంటాడు. తిట్టవలసి వస్తే చాలా మైన ఇంగ్లీషుభాషలోనే వాడి మరీ తిట్టుతాడు. నాస్తి

కిన్నరమెట్టుబంగి సం
గాతపు సన్నబంగి జయకారపు
కిన్నెర గౌళపంతులా
సాతత తానతానల పసన్ దిపుహాకెడు
గోటిచిటాటుబల్
మోహితలుపన్ బలెన్ హరువు
మొల్లము గావలె నచ్చతెన్గులీ
రీతిగ, సంస్కృతమ్ము బచరించడి
పట్టున భారతీ వధూ
టీతపనీయగర్భనికటీ భవదానన
పద్మ సాహితీ
భౌతిక నాటక ప్రకర భారతభారతి
సమ్మత ప్రభా
పాత ఘుమంఘుమార్భ బహుభంగ
ఘుమంఘుమ ఘుంఘుమార్భటీ
జాతక తాళయుగ్మలయ సంగతచుంచు
విపంచికా మృదం
గాతత తెపితత్తపి తపోధిత ధంధ
మిధాణుధింధుటా
ప్రాత నయానునాల పదవారకు
హుద్యహాహా ఘంకిణీ
నూతన ఘల్లులాచరణ నూపుర
ఘుళ్ళుఘుళీ మరంద సం
ఘాత వియద్ధునీ చకచక ద్వికచోత్పల
సార సంగ్రహా
యాతకుమార గంధవహహారి సుగంధ
విలాసయుక్తమై
చేతము జల్ల సేయవలె జల్లున
జల్లవలెన్ మనోహర
ద్రాక్షలక గోస్తనీఫల మధుద్రవ
గోఘృత పాయస ప్రసా
రాతి రసప్రసార రుచిర ప్రసరమ్ముగ
సారెసారెకున్.

శ్యామశాస్త్రి: శభాష్, బాగుంది. కాని, నాదో చిన్న ధర్మసందేహం తీరుస్తారా? ఇది నిజంగా అల్లసాని పెద్దన్నగారి గొంతుకేనా? లేక ఏ ఆధునికుడి చేతనో పడి పింఛి రకాల్ని పీకారా?

నరసింహం: శ్యామశాస్త్రిగారు బుద్ధికి బృహస్పతిని మించిపోతున్నారు. మీకు ఇలాంటి ధర్మసందేహాలు ఎలాగ కలుగుతాయో ఆశ్చర్యం. రామచంద్రరావు తరఫున మీకు హామీ ఇస్తున్నాను. ఇది ఆంధ్రకవితా పితామహుడి గొంతుకే! ఈ దశ్కాల సహాయంతో పద్యం చదివిన నాటి కాలాన్ని నిఘుడియాలలోనే హా నిర్ణయించ వచ్చును. ఇటలీ పాశ్చాత్య కవి ఎంత ఉపయోగకరమో మీరే ఆలోచించుకోండి.

రామచంద్రరావు: మానవుడికి ఇతర జంతువులకీ ఉన్న భేదం అంతా భాషలోనే. అట్లాంటి ప్రాచీన కాలపు ధ్వనులను పట్టుకోవడానికి

